## 30th November 2021:

AIDS awareness Meeting at st. Ann's College conducted by NSS Units of st Ann's College on 30th November 2021. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS acted as the chief Resource person. Y. ANASUYA DEVI, V. ANJALI DEVI,A.SANDHYA RANI& N. NADIYA NADESAN addressed the gathering. The students and NSS volunteers participated in the programme. Sister Gisele, correspondent , Dr. Sister Prema Kumari, principal of st Ann's Degree college and Sister Janice, principal of st. Ann's junior college appreciated the organizers of the meeting.




ST. ANN
FOR WOMEN


Essay Writing Competition



RNI NO: APTEL/2016/68912

న్యూస్ 99

తెలుగు దినపత్రిక

# ఎయిడ్స్ పట్ల యువత అప్రమత్తతతో ఉండాలి

## ▸▸ జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి...




**ములగాడ.న్యూస్99.నవంబర్30:** హెచ్.ఐ.వి / ఎయిడ్స్ పట్ల యువత అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో మంగళంకారం "ఎయిడ్స్ పై యువత అప్రమత్తత " అనే అంశం పై నిర్వహించిన సదస్సులో ముఖ్య వక్తగా మాట్లాడుతూ... 92% ఎయిడ్స్ సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల వస్తోందని, దీనిని నివారించడానికి యువత సురక్షిత లైంగిక విధానాలను తెలుసుకోవాలని అన్నారు. వివాహానికి ముందు లైంగిక సంబంధాలు వద్దని, వివాహం తరువాత భార్యాభర్తలు ఇద్దరూ ఒకరికొకరు నమ్మకంగా, విశ్వాసంగా ఉండాలని, వివాహేతర సంబంధాల జోలికి పోకూడదని, అదే సురక్షిత లైంగిక విధానమని అన్నారు, సదస్సులో "ఎయిడ్స్ వచ్చే మార్గాలు - నివారణ" పై వై. అనసూయా దేవి, "ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుని ఆదరించే విధానం" పై అంజలీ దేవి, ఆరోగ్యవంతమైన జీవన విధానం" పై సంధ్య మాట్లాడారు. కార్యక్రమంలో నదియ, లైబ్రేరియన్ శిరీష, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు, జాతీయ సేవా పథక కార్యకర్తలు పాల్గొన్నారు. సిస్టర్ గెసిల్లా, సిస్టర్ ప్రేమ, సిస్టర్ జానీస్ సదస్సు నిర్వాహకులను ప్రశంసించారు,

# వ్యాధులపై అవగాహన అవసరం




**కార్యక్రమంలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి**

**మల్కాపురం:** యువత పలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విలువైన తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి విద్యార్థులకు సూచించారు.మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఆవరణలో మంగళవారం ఎయిడ్స్ పై యువత అప్రమత్తం అనే అంశంపై సదస్సు జరిగింది. లైంగిక సంబంధాల వల్ల ఎయిడ్స్ వస్తుందని,దీని పట్ల యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. వివాహం తర్వాత భార్యభర్తలు ఇద్దరూ నమ్మకంగా,విశ్వాసంగా మెలగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి వై.అనసూయాదేవి, ప్రిన్సిపాల్ ప్రేమ, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Wed, 01 December 2021
https://epaper.sakshi.com/c/64673107

ఈనాడు

epaper.eenadu.net

# చైతన్యంతోనే ఎయిడ్స్ నివారణ

సింధియా, న్యూస్‌టుడే : సురక్షితం కాని లైంగిక జీవనాన్ని గడపడమే ఎయిడ్స్‌కు ప్రధాన కారణమని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి ఊపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం సెయింట్‌ఆన్స్ కాలేజీలో నిర్వహించిన 'ఎయిడ్స్ వ్యాధి-యువత అప్రమత్తత' అంశంపై ఆమె ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు వై.అనసూయదేవి, అంజలీ, సంధ్య, సదియా మాట్లాడారు.

Date : 01/12/2021 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM CITY )
PageNo : 03



## 1st December 2021:

Miss. Y. ANASUYA DEVI, NSS PO Unit-II of this college acted as the chief Resource person in a meeting on "AIDS awareness" conducted by st. Ann's College on 1st December 2021 for the entire college.













RNI NO: APTEL/2016/68912

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను ఆదరించాలి..!

▸▸ జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి...







ములగాడ. న్యూస్99. డిసెంబర్ 01: ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, అందువల్ల ఎటువంటి విచక్షణ లేకుండా ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను ఆదరించాలని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి అన్నారు. బుధవారం మల్కాపురం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో విద్యార్థులందరిని ఉద్దేశించి ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా ఆమె మాట్లాడుతూ - విపరీతమైన జ్వరం తరచూ వచ్చి తగ్గుతూ ఉంటే, శరీర బరువు ఎటువంటి ప్రయత్నం లేకుండా ఒక్కసారి 1/10 వ వంతు తగ్గితే, వెంటనే హెచ్.ఐ.వి. టెస్ట్ చేయించుకోవాలని, ఒక టెస్టింగ్ నెదర్లు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను చేస్తారని ఆమె అన్నారు. 'ఎలీసా " టెస్ట్ ద్వారా హెచ్.ఐ.వి నీ తెలుసుకోవచ్చని అన్నారు. ఒకవేళ ఎయిడ్స్ ఉన్న ప్పటికీ భయ పడక్కర్లేదని, ఆరోగ్య వంతమైన జీవన విధానాన్ని పాటిస్తే 20 సం వరకు జీవన కాలాన్ని పొడిగించుకోవచ్చని అన్నారు. హెచ్.ఐ.వి. వ్యాధి గ్రస్తులు కుటుంబం లో అందరితో కలసి ఉండచ్చని, వారిని మానసికంగా బాధపెట్ట కూడదని అన్నారు. ఒక వేళ ఎవరైనా ఎయిడ్స్ తో బాధపడుతూ అనాథగా కనిపిస్తే, వారిని నర్సీపట్నం దగ్గర గల కొండల అగ్రహారం లోని ఇమ్మాన్యుయేల్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ లో చేర్చవచ్చని కూడ ఆమె అన్నారు. ఎయిడ్స్ రాకుండా చూసుకోడాన్కి అవగాహన, ఆచరణ, అప్రమత్తత అవసరమని, ఎయిడ్స్ కు సంబంధించి సంతవరకు మాటే మందని, చైతన్యమే చికిత్స అని అన్నారు. సమావేశంలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానిస్ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నాటిక ఆహూతులను ఆలోచింపజేసింది. కార్యక్రమ నిర్వాహకులను జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్య లక్ష్మి అభినందించారు,

# అవగాహనే ఎయిడ్స్‌కు మందు



ప్రతిజ్ఞలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

మల్కాపురం: ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చులకన భావం వద్దని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి అన్నారు. ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల వద్ద బుధవారం ప్రతిజ్ఞ చేయించారు. ఆమె మాట్లాడుతూ విపరీతమైన జ్వరం తరుచూ వచ్చి తగ్గుతూ ఉంటే,శరీర బరువు ఎటువంటి ప్రయత్నం లేకుండా ఒక్కసారి తగ్గితే తక్షణం హెచ్ ఐవీ పరీక్ష చేయించుకోవాలన్నారు. యువత లక్ష్యంవైపు అడుగులు వేయాలన్నారు. వ్యాధి గ్రస్తులపట్ల చులకన వద్దన్నారు.ఎయిడ్స్ అంటు వ్యాధి కాదన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు,ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి Thu, 02 December 2021
https://epaper.sakshi.com/c/64705334

# ఎయిడ్స్ పట్ల అప్రమత్తత ఉండాలి

ప్రజాశక్తి -ములగాద

ఎయిడ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి సూచించారు. సెయిర్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన బుధవారం ఎయిడ్స్‌పై యువత అప్రమత్తత అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల 92 శాతం ఎయిడ్స్ వస్తోందని తెలిపారు. దీనిని నివారించడానికి యువత సురక్షిత లైంగిక విధానాలను పాటించాలని సూచించారు. ఈ సదస్సులో ఎయిడ్స్ వచ్చే మార్గాలు, నివారణపై వై.అనసూయాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంజలీదేవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
Thu, 02 December 2021
epaper.prajasakti.com/c/64705571

## 1st December 2021:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS acted as the chief guest in a meeting on "AIDS awareness" conducted by BVK college on1st December 2021 on the eve of World AIDS day.. Dr. Kalyani , principal and Dr. Ratna Sekhar , NSS Programme officer and NSS volunteers participated in the programme.




RVK DEGREE COLLEGE
NSS UNIT - III
WORLD
AIDS
DAY







న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ఎయిడ్స్ నివారణకు యువత కృషి చెయ్యాలి: ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి

ములగాడ. న్యూస్99. డిసెంబర్02:







ఎయిడ్స్ నివారణకు యువత కృషి చెయ్యాలని జాతీయ సేవా పథకం జిల్లా గ్రం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. విశాఖ ద్వారకానగర్ లో గల బి.వి.కె. కళాశాల లో గురువారం ఎయిడ్స్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిధిగా ప్రసంగిస్తూ- ఎయిడ్స్ కు మందులేదని. నివారణ ఒక్కటే మార్గమని. అందువల్ల యువత నివారణ పై దృష్టి పెట్టాలనిన్నారు. ఎయిడ్స్ నివారణకు ఎల్లప్పుడూ లైసెన్స్ పొందిన బ్లడ్ బ్యాంక్ నుండి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలని. డిస్పోజబుల్ సిరంజులు. సూదులను వాడాలని. తల్లి నుండి బిడ్డకు రాకుండా ప్రతి ప్రసవం ఆసుపత్రి లోనే జరిగే లా చూడాలని. సురక్షిత లైంగిక సంబంధాలకు గాను, వివాహానికి ముందు లైంగిక సంబంధాలు ఉండ కూడదని. వివాహానంతరం భార్యాభర్తలిద్దరూ ఒకరి కొకరు నమ్మకంగా. విశ్వాసంగా కట్టుబడి ఉండాలని, వివాహేతర సంబంధాలకు జోలికి పోకూడదని అన్నారు. అనంతరం విద్యార్థిని లకు క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. సమావేశంలో బి.వి.కె. డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డా కళ్యాణి. బి.వి.కె. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా రత్నశేఖర్. వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం భాగ్యలక్ష్మిని కళాశాల యాజమాన్యం సన్మానించారు,

# ఎయిడ్స్ నివారణకు యువత కృషి చేయాలి




గాజువాక (విజయభాను న్యూస్) : ఎయిడ్స్ నివారణకు యువత కృషి చెయ్యాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. విశాఖపట్నంలోని ద్వారక నగర్ లో గల బి.వి.కె. కళాశాల ఎయిడ్స్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ - ఎయిడ్స్ కు మందులేదని, నివారణ ఒక్కటే మార్గమని, అందువల్ల యువత నివారణ పై దృష్టి పెట్టాలని అన్నారు. ఎయిడ్స్ నివారణకు ఎల్లప్పుడు లైసెన్స్ పొందిన బ్లడ్ బ్యాంక్ నుండి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలని , డిస్పోజబుల్ సిరంజులు, సూదులను వాడాలని, తల్లి నుండి బిడ్డకు రాకుండా ప్రతి ప్రసవం ఆసుపత్రిలో జరిగేలా చూడాలని, సురక్షిత లైంగిక సంబంధాలకు గాను, వివాహానికి ముందు లైంగిక సంబంధాలు ఉండ కూడదని, వివాహానంతరం భార్యాభర్తలిద్దరూ ఒకరి కొకరు ఎనమ్మకంగా, విశ్వాసంగా కట్టుబడి ఉండాలని, వివాహేతర సంబంధాల జోలికి పోకూడదని అన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. అనంతరం భాగ్యలక్ష్మిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. సమావేశంలో బి.వి.కె. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కళ్యాణి , బి.వి.కె. జాతీయ సేవాపథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రత్నశేఖర్ వలంటీర్లు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణకు యువత కృషి చేయాలి

సబ్బవరం న్యూస్ విజన్: ఎయిడ్స్ నివారణకు యువత కృషి చేయాలని,జాతీయ సేవ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ,సేవ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేస్తూ, యువత కి ముఖ్యంగా మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల, ఆంధ్రా యూనివర్సిటీలో పేరు ప్రఖ్యాతులు కలిగిన ఇ. పి. ఎస్. భాగ్యలక్ష్మి తెలిపారు. విశాఖపట్నం లో ద్వారకనగర్ లో ఉన్న బి. వి. కె. కళాశాల(భారతీయ విద్యా కేంద్రం) లో గురువారం ఎయిడ్స్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ,ఎయిడ్స్ కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని అందువల్ల యువత నివారణ పై దృష్టి పెట్టాలని కోరారు. ఎయిడ్స్ నివారణకు ఎల్లప్పుడూ అనుమతి ఉన్న బ్లడ్ బ్యాంక్ నుండి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలని, డిస్పోజబుల్ సూదులు, సిరంజలు వాడాలని, తల్లినుండి బిడ్డకు రాకుండా ప్రతి ప్రసవాలు హాస్పిటల్ లో జరిగే విధంగా చూడాలని,సురక్షిత లైంగిక సంబంధాలు గాను వివాహానికి ముందు లైంగిక సంబంధాలు ఉండకూడదు అని, వివాహానంతరం భార్య భర్తల మధ్య నమ్మకం, విశ్వాసం కలిగి ఉండలని,వివాహేతర సంబంధాలు జోలికి పోకుండా ఉండాలని




భాగ్యలక్ష్మి తెలిపారు. అనంతరం విద్యార్థులు కు క్విజ్ పోటీలు నిర్వహించారు.సమావేశంలో బి. వీ. కె. కళాశాల డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్యాణి, బి. వీ. కె. కళాశాల జాతీయ సేవ పథకం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రత్న శేఖర్,వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం బి. వీ. కె. కళాశాల యాజమాన్యం భాగ్యలక్ష్మి ని ఘనంగా సన్మానించారు.

**1st December 2021:**

**Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS participated as guest of honour in a Programme on "Gender Sensitivity" conducted by IQAC and women's cell of Mrs. AVN College on 1st December 2021 under Mrs. Indrani Jagga Rao Memorial Lecture.**




Mrs. A.V.N. College
Smt. A. INDRANI JAGGAROW
MEMORIAL LECTURE ON
"GENDER SENSITIVITY"






Mrs. A.V.N. College
Smt. A. INDRANI JAGGAROW
MEMORIAL LECTURE ON
Mrs. A.V.N. COLLEGE
VISAKHAPATNAM

# Mrs. A.V.N. College

ESTD : 1860

*(Temple of Learning of 160 years)*

Visakhapatnam - 530 001. Ph : 0891-2568004



Sri. A.V. Narasinga Rao
Founder & Scientist

# INVITATION



**Smt. A. INDRANI JAGGAROW
MEMORIAL LECTURE ON
" GENDER SENSITIVITY"**

Organized by

**WOMEN'S CELL & IQAC, Mrs. A.V.N. COLLEGE**

Visakhapatnam

## RESOURCE PERSONS

**Dr. P. USHA**

Director,
DDD Center for Women's Studies
Andhra University, Visakhapatnam

**Smt. E. P. S. BHAGYA LAKSHMI**

Lecturer in Political Sciences
NSS District Programme Officer
St Ann's Degree College, Visakhapatnam

**Date : 1.12.2021 Time : 12 Noon**

**Venue : Seminar Hall**

Sri. A. V. Adeep Bhanoji Row
Correspondent

Prof. D. Vijayaprakash
Principal

# మహిళల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం

డాబాగార్డెన్స్: సమాజంలో మహిళలను చిన్నచూపు చూడొద్దని ఏయూ సెంటర్ ఫర్ వుమెన్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ పి.ఉష కోరారు. ఏవీఎన్ కళాశాల మాజీ చైర్‌పర్సన్ ఇందిరాణి జగ్గారావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా బుధవారం 'ఇందిరాణి జగ్గారావు మెమోరియల్ లెక్చర్ ఆన్ జెండర్ సెన్సిటివిటీ' పేరిట కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి, అన్ని రంగాల్లో వారు ముందుండాలని ప్రోత్సహించాలన్నారు. అతివల విద్యా ఔన్నత్యం దేశ పురోభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని వారినుద్దేశించి పేర్కొన్నారు. జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్, సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరికీ ఆదర్శం ఇందిరాణి జగ్గారావు అని కొనియాడారు. పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి, మహిళల విద్యాభివృద్ధికి ఇందిరాణి ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఏయూ ఫిజిక్స్ విభాగం లెక్చరర్ ఎస్.శ్రీనివాసరావు, ఏయూ గణిత విభాగం లెక్చరర్ ఎస్.రామకృష్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రినాయుడు, పి.కృష్ణకుమారి, ఎం.స్వరాజ్యలక్ష్మి, కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.మంగమ్మ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఉష

సాక్షి Thu, 02 December 2021
https://epaper.sakshi.com/c/64705283

## 3rd December 2021:

NSS Units of st Ann's College observed International day of Persons with Disabilities on 3rd December 2021 at Ann's College premises. Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI acted as Organisers. NSS volunteers participated in the programme .










INTERNATIONAL DAY OF
PERSONS WITH
DISABILITIES
DECEMBER 3
'Not all Disabilities are Visible'
Blue Badge Parking
Easy-Read Menu
Staff trained in Sign Language
HEARING LOOP
BHAGYA LAKSHMI EPS
District Programme Officer, NSS
Visakhapatnam

"Leadership and participation of persons with disabilities toward an inclusive, accessible and sustainable post-COVID-19 world"

International Day

3 December

Persons with Disabilities

# BHAGYA LAKSHMI EPS

**District Programme officer,NSS**
**Visakhapatnam**



ఈనాడు
epaper.eenadu.net

స మా చా రం

## దివ్యాంగుల సంక్షేమానికి సహకారం

మల్కాపురం(సింధియా), న్యూస్‌టుడే : దివ్యాంగుల సంక్షేమానికి సమాజంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం సెయింట్‌ఆన్స్ కళాశాలలో నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీవో వై.అన సూయదేవి, ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ, సిస్టర్ గిసెల్లా తదితరులు పాల్గొన్నారు.

Date : 04/12/2021
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

## దివ్యాంగులకు అవకాశాలు కల్పించాలి

మల్కాపురం : దేశ జనాబాలో 2.25 శాతం ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అన్ని అవకాశాలు కల్పించాలని, వారి అభివృద్ధికి కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు పెన్షన్ ఇస్తే సరిపోదని, వారికి శాశ్వత ఉపాధి కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక పాఠశాలలు కాకుండా వారు అందరితో కలిసి చదువుకునేలా చూడడం ఉత్తమమైన పద్ధతి అని అన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని అవకాశాలు కల్పించాలి



ములగాడ : దివ్యాంగులకు ప్రభుత్వం తగిన అవకాశాలు కల్పించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ పి ఎస్ భాగ్యలక్ష్మి కోరారు. మల్కాపురం సెంటెన్స్ కళాశాలలో జరిగిన జాతీయ దివ్యాంగుల దినోత్సవ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ జనాభాలో 2.25శాతం ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు తగిన అవకాశాలు కల్పించాలని అన్నారు. దివ్యాంగులకు ఉన్న 3 శాతం రిజర్వేషన్ ప్రకారం ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్లు ఇస్తే సరిపోదని శాశ్వత ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వనజను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం యూనిట్ -2 అధికారి వై అనసూయదేవి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

**2nd to 5th December 2021**:

st. Ann's College & NSS Units of this college jointly organised Pollution control activities in st. Ann's College. Clean & Green programmes, Extension Lecture and Slogan writing competition were conducted as a part of these activities. These activities were conducted from National Pollution day ( 2nd December ) to World Soil day.( 5th December)










THE PURE
T. FOR
LL SEE GOD
MATHEW-5:8



మనసు కాలుష్యం
మనిషి మనుగడకు ముప్పు
పర్యావరణ కాలుష్యం
మానవ జాతి మనుగడకే ముప్పు
కాలుష్యాన్ని తగ్గించండి...
పర్యావరణాన్ని రక్షించండి
జాతీయ
కాలుష్య నియంత్రణ దినోత్సవం
National
Pollution Control Day
2 December


జన్మంతా మోసే నేల తల్లి ఋణం
ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేం
ఒక చిన్న మొక్కని నాటి
నేలమ్మ ఆయుష్షును కాపాడి
కొంచెం అయినా
ఋణం తీర్చుకుందాం
ప్రపంచ
మృత్తిక [నేల] దినోత్సవం
Dec 05
way2news

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# కాలుష్య నివారణకు అంతా కృషి చెయ్యాలి

**»» సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా సిస్టర్ ప్రేమ కుమారి**






ములగాడ.న్యూస్99.డిసెంబర్ 04: రోజురోజుకి పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించ డానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. కళాశాల ఆవరణలో శనివారం "పచ్చదనం - పరిశుభ్రత" కార్యక్రమాని ఆమె ప్రారంభిస్తూ ఒక వారం రోజుల పాటు మొక్కలు. నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ప్రతి తరగతి నుండి విద్యార్థినులు కొన్ని మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. అనంతరం జాతీయ సేవా పథకం సీనియర్ పోగ్రాం అధికారి వై అనసూయా దేవి "భోపాల్ గ్యాస్ దుర్ఘటన పై విద్యార్థులకు అవగాహన కల్గించారు. ఈ సంఘటన డిసెంబర్ 2వ, తేదీన జరగడం వల్ల ప్రతి ఏటా డిసెంబర్ 2వ, జాతీ తేదిని, కాలుష్య నియంత్రణ దినోత్సవంగా జరుపుతున్నారని అన్నారు."కాలుష్య నియంత్రణ" పై నినాదాల పోటీని నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్య లక్ష్మి, కళాశాల గ్రంథాలయాధికారి శ్రీమతి జి. శిరీష చేతల మీదుగా బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వివిధ తరగతుల వారు క్యాంపస్ను శుభ్రపరిచి. మొక్కలు నాటారు.

## 6th December 2021:

NSS Units of st Ann's College observed the Death anniversary of Dr. B.R. Ambedkar on 6th December 2021. Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI conducted the programme. The Volunteers of 1st B.A 2nd semester participated in the programme and shared their ideas about the contribution of Dr. B. R. Ambedkar to the development of india.








FLASH NEWS

RNI No. APTEL/2015/66277

# ఫ్లాష్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలుగు వార్తా పత్రిక

Website: www.flashnewsprajalakosam.com

# స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

## జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి









మల్కాపురం - ఫ్లాష్‌న్యూస్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ మహాపరినిర్వాణ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ గురించి యువత విస్తృతంగా చదవాలని, జ్ఞానాన్ని సముపార్జించాలని అన్నారు. కులం పునాదిపై ఒక జాతి గాని, నీతిని గాని నిర్మించలేరని అంబేద్కర్ చెప్పిన మాట ఎన్నటికీ శిరోధార్యమని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారిణి వై.అనసూయాదేవి మాట్లాడుతూ అంబేద్కర్ ఆత్మ గౌరవానికి పెద్దపీట వేశారని, అంతా ఆత్మ గౌరవంతో ఆనందంగా జీవించాలని సూచించారు. అంబేద్కర్ జీవిత చరిత్రపై పలువురు విద్యార్థినులు ప్రసంగించారు. జయలక్ష్మి అనే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అంబేద్కర్ చిత్రపటాన్ని అద్భుతంగా గీసింది. ఆమెను బహుమతితో సత్కరించారు. కార్యక్రమంలో వాలంటీర్లు, సిస్టర్స్ పాల్గొన్నారు.

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO: VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# డా అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత: ఇపీఎస్ భాగ్యలక్ష్మీ..







**ములగాడ.న్యూస్99. డిసెంబర్ 06:**

డా బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మీ అన్నారు. స్థానిక మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం డా బిఆర్ అంబేద్కర్ మహా మహాభి నిష్క్రమణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో ఆమె మాట్లాడుతూ...అంబేద్కర్ గురించి యువత విస్తృతంగా చదవాలని, జ్ఞానాన్ని సముపార్జించాలని అన్నారు. కులం పునాది పై ఒక జాతిని గాని, నీతిని గాని నిర్మించ లేరని అంబేద్కర్ చెప్పిన మాట ఎన్నటికీ శిరోధార్యమేనని అన్నారు.

సమావేశంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయా దేవి మాట్లాడుతూ... అంబేద్కర్ ఆత్మ గౌరవానికి పెద్దపీట వేశారని, ఆత్మగౌరవంతో ఆనందంగా జీవించాలని అన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్రపై పలువురు విద్యార్థినులు ప్రసంగించారు. జయలక్ష్మి అనే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అంబేద్కర్ చిత్రపటాన్ని అద్భుతంగా గీసీ తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థికి బహుమతి ఇచ్చి సత్కరించింది. కార్యక్రమంలో వాలంటీర్లు సిస్టర్ లు పాల్గొన్నారు,

**10th December 2021:**

NSS Volunteers of St.Ann’s college organised Plantation programme at st. Ann's Degree college premises on 10th December 2021 at st. Ann's College campus. Sister Prema Kumari, principal of st Ann's Degree College inaugurated the programme. Y. ANASUYA DEVI & V.ANJALI DEVI Supervised the programme. E.P.S. BHAGYA LAKSHMI, appreciated all the participants and organizers of the programme.





RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21
న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# పచ్చని పరిసరాలతో ఆరోగ్య జీవనం సాధ్యం: ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ...





ములగాడ. న్యూస్99. డిసెంబర్ 10:

పరిసరాలు మొక్కలతో పచ్చగా ఉన్నప్పుడే ఆరోగ్య జీవనం, ఆహ్లాదకర వాతావరణం ఏర్పడతాయని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో బి.ఎ. విద్యార్థినుల ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ... ఆక్సిజన్ సమృద్ధిగా లభించడాన్ని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం జామ. రామఫలం, అంజీరా, మందార, గులాబీ మొక్కలను విద్యార్థినీలు నాటారు. కార్యక్రమాన్ని అధ్యాపకులు వై అనసూయాదేవి, లక్ష్మీదేవి, వి అంజలీదేవి, రూప, త్రివేణి తదితరులు పర్యవేక్షించారు. వీరందరిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి అభినందించారు,

## పచ్చదనంతో సంపూర్ణ ఆరోగ్యం

మల్కాపురం: మన చుట్టూ ఉన్న పరిసరాలు పచ్చగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడ తాయని మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ ప్రేమ అన్నారు. కళాశాల ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్ర మాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఆక్సిజన్ సమృద్ధిగా లభించాలంటే మొక్కల పెంపకం ఒక్కటే మార్గమన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు,లేదా ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని కోరారు.కార్యక్రమంలో ఎన్ఎ స్ఎస్ ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మి,అనసూయాదే వి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 11 December 2021
https://epaper.sakshi.com/c/64883827

## మొక్కలు నాటే కార్యక్రమం

మల్కాపురం: స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళా శాల ఆవరణలో ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.అనసూయదేవి, లక్ష్మి దేవి, వి.అంజలిదేవి, రూప, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## 10th December 2021:

NSS Units of st Ann's College Conducted a meeting on "International Human Rights Day" on 10th December 2021 at st. Ann's College premises. Miss. E.PS. BHAGYA LAKSHMI, Y. ANASUYA DEVI & V.ANJALI DEVI conducted the programme. The Volunteers participated in the Meeting and Essay writing Competition. Prizes are given to the winners. Dr. Sister Prema Kumari, principal of st. Ann's Degree college congratulated the prize winners and participants.














SPEAK UP
STOP DISCRIMINATION
HUMAN RIGHTS DAY 10 DECEMBER 2010
Bhagya lakshmi EPS
District Programme officer, NSS
Visakhapatnam

# స్వేచ్ఛ,సమానత్వాలు మానవ హక్కుల వలనే సాధ్యం:

## జాతీయ సేవ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి

స్వేచ్ఛ, సమానత్వాలు మానవ హక్కుల వల్లనే సాధ్యమని జాతీయ సేవ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల వద్ద జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ...వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సామాజిక అవకాశాలే హక్కులని, ఆ అవకాశాలను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలదని అన్నారు. దోపిడి నివారణకు, దురాచారాల నిర్మూలనకు, సమాజ సర్వతోముఖాభివృద్ధికి హక్కులు ఎంతో అవసరమని అన్నారు. "హక్కులకు పరిరక్షణ" పై జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి ప్రసంగించారు.

ఈ సందర్భంగా " మానవ హక్కుల ప్రకటన ఆవశ్యకత" పై వక్తృత్వ పోటీని "హక్కులు – రకాలు – సవాళ్ళు " అనే అంశం పై వ్యాసరచన పోటిని నిర్వహించారు. వీటిలో విజేతలైన మాధురి. కామేశ్వరి. సునీత. రమ్య. కనక మహాలక్ష్మి. నూర్జహాన్. పావని. లావణ్య లకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో వలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరందరిని ప్రిన్సిపాల్ అభినందించారు,



RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# స్వేచ్ఛ, సమానత్వాలు మానవ హక్కుల వలనే సాధ్యం

▸▸ ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి



**ములగాడ.న్యూస్99. డిసెంబర్ 10:** స్వేచ్ఛ, సమానత్వాలు మానవ హక్కుల వలనే సాధ్యమని జాతీయ సేవ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల వద్ద జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం లో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ...వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సామాజిక అవకాశాలే హక్కులని, ఆ అవకాశాలను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలదని అన్నారు. దోపిడి నివారణకు, దురాచారాల నిర్మూలనకు, సమాజ సర్వతోముఖాభివృద్ధికి హక్కులు ఎంతో అవసరమని అన్నారు. "హక్కులకు పరిరక్షణ" పై జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి ప్రసంగించారు. ఈ సందర్భంగా " మానవ హక్కుల ప్రకటన ఆవశ్యకత" పై వక్తృత్వ పోటీని "హక్కులు – రకాలు – సవాళ్ళు " అనే అంశం పై వ్యాసరచన పోటీని నిర్వహించారు. వీటిలో విజేతలైన మాధురి, కామేశ్వరి, సునీత, రమ్య, కనక మహాలక్ష్మి, సూర్జహాన్, పావని, లావణ్య లకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో వలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరందరిని ప్రిన్సిపాల్ అభినందించారు,

ఈనాడు
epaper.eenadu.net

## మానవ హక్కుల రక్షణే ధ్యేయం

సింధియా, న్యూస్‌టుడే: సమాజంలో అన్ని వర్గాలు సమష్టిగా పని చేస్తూ.. మానవ హక్కుల రక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం సెయింట్‌ఆన్స్ కళాశాలలో నిర్వహించిన 'మానవ హక్కుల దినోత్సవం'లో ఆమె మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా అనుభవించాలన్నారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీవో వై.అనసూయదేవి 'మానవ హక్కులు-పరిరక్షణ' అంశంపై మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి... విజేతలైన సునీత, మాధురి, సూర్యహాసన్, కామేశ్వరికి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఎన్‌ఎస్‌ఎస్ పీవో భాగ్యలక్ష్మి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: సమాజంలో స్వేచ్ఛా జీవితం ప్రతి పౌరుడి హక్కు అని గోపాలపట్నం తహసీల్దార్ పి.వి.ఎల్.ఎన్.గంగాధరరావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండల కార్యాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు. మానవ హక్కుల మిషన్ నగర మీడియా కార్యదర్శి కె.సంజీవన్ ఆధ్వర్యంలో ఆయన వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు కె.కరుణకుమార్, వెంకటరమణ, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Date : 11/12/2021 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY )
PageNo : 03

## మానవ హక్కులతో స్వేచ్ఛ, సమానత్వం

మల్కాపురం: స్వేచ్ఛ,సమానత్వాలు మానవ హక్కులతోనే సాధ్యమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు.మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల వద్ద శుక్రవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సామాజిక అవకాశాలే హక్కులని, అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని చెప్పారు.దోపిడీ నివారణకు,దురాచారాల నిర్మూలనకు ,సమాజ సర్వతోముఖాభివృద్ధికి హక్కులు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మానవ హక్కుల ప్రకటన ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యక్తృత్వ పోటీ,హక్కులు–రకాలు–సవాళ్లు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు.వీటిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు అందిస్తున్న భాగ్యలక్ష్మి

సాక్షి Sat, 11 December 2021
https://epaper.sakshi.com/c/64883861

మల్కాపురం : స్వేచ్ఛ అసమానత్వం మానవ హక్కుల వల్లే సాధ్యమని జిల్లా ప్రోగ్రామింగ్ అధికారిని భాగ్యలక్ష్మి అన్నారు



శుక్రవారం సెంట్ ఆన్స్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చేయూత అందించి మానవహక్కుల కల్పనకు కట్టుబడి ఉండాలని కోరారు ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సేవా పథకం ప్రోగ్రామింగ్ అధికారిని అనసూయదేవి విద్యార్థులు పాల్గొన్నారు..



**11th December 2021:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI conducted AWARENESS on INDIAN CONSTITUTION in different classes of St.Ann's college under the supervision of Dr.Sr. Premakumari, principal, St.Ann's Degree college & sr.Janice, principal, St.Ann's junior college. These are conducted from constitution day to Human rights day.




I B.COM ( Com
IB.Sc (CBZ & M


II HEC
I Bi.P.C
IIMPC
III CBZ&
III BT


IBA
I B.Sc ( CBZ)
IMPC
II CEC


Constitution of India
II sem
B.Sc ( MS
II CSC

11th December 2021:

Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI participated & congratulated the team of 2- day workshop on " Content writing " conducted by department of English of st. Ann's Degree college for women on 10th and 11th December 2021. Dr. Vempati Guru Charan acted as the Resource person.


ST.ANN'S COLLEGE FOR WOMEN
Department of English

# విషయాన్ని సూటిగా. స్పష్టంగా చెప్పడం ఒక కళ: ప్రముఖ పాత్రికేయులు మరియు అద్యాపకులు డా వెంపటి గురుచరణ్...

ఒక అంశం గురించి వ్రాసేటప్పుడు విషయాన్ని సూటిగా, స్పష్టంగా చెప్పడం ఎంతో అవసరమని, అది ఒక కళ అని ప్రముఖ పాత్రికేయులు మరియు అద్యాపకులు డాక్టర్ వెంపటి గురుచరణ్ అన్నారు. ఆదివారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ఇంగ్లీషు డిపార్ట్ మెంట్ అధ్వర్యంలో విషయాన్ని  అర్థం అయ్యేలా చెప్పడం - పాటించ వలసిన నియమాలు" అనే అంశం పై రెండు రోజుల వర్క్ షాపు జరిగింది. దానిలో ఆయన కీలకోపన్యాసం చేస్తు - విషయాన్ని ఇతరుల అభిరుచికి తగినట్లుగా చెప్పాలని, సంక్షిప్తంగా చెప్పాలని అన్నారు. విషయాన్ని చెప్పెముందు భావాలను సిద్ధం చేసుకోవాలని, సరళమైన భాష ఉపయోగించాలని అన్నారు. ఈ వ్రాయడం పైనే ఎడ్వర్టైజ్ మెంట్ రంగం మొత్తం ఆధారపడి ఉందని అన్నారు.

సదస్సుకు కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసెల్లా అధ్యక్షత వహించగా, సమావేశంలో ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ, అంగ్ల అధ్యాపకులు స్వర్ణ, రోజా, అబేదా తదితరులు పాల్గొన్నారు. వీరందరిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి, అధ్యాపకులు వై. అనసూయ దేవి  'అభినందించారు.





**13th December 2021:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS Participated in the Preparation of Action plan on Risk communication and community engagement project sanctioned by UNICEF to the NSS cell of Andhra University for the year 2021- 22.



FLASH NEWS

RNI No. APTEL/2015/66277

ఫ్లాష్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలుగు వార్తా పత్రిక

Website: www.flashnewsprajalakosam.com

# కోవిడ్‌పై అవగాహనకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం





మల్కాపురం - ఫ్లాష్‌న్యూస్ : ఒమిక్రాన్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఒక సంవత్సరానికి గాను కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ కార్యాచరణ ప్రణాళిక తయారీలో జాతీయ సేవా పథక ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ సర్వసిద్ధి హరనాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ శ్రీ జేమ్స్ ప్రసాద్ పాల్గొన్నారు. వీరికి జాతీయ సేవా పథక కార్యాలయ సిబ్బంది కేశవ్, చంటి సహకారాన్ని అందించారు. ఈ ప్రాజెక్టును విశాఖలోని ఎంవీపీ కాలనీ నుండి గాజువాక వరకు గల ప్రాంతాల్లోనూ పాడేరు లోని 11 గిరిజన మండలాలల్లోనూ అమలు చేయనున్నారు. దీని అమలుకు సిటీలో 20 మంది ప్రోగ్రాం అధికారులను, పాడేరు డివిజన్‌లో 15 మంది ప్రోగ్రాం అధికారులను, 350 మంది వలంటీర్లను (200 మందిని సిటీ నుండి 150 మందిని పాడేరు డివిజన్ నుండి) ఎంపిక చేయడం జరిగింది. వీరందరికీ శిక్షణా కార్యక్రమాన్ని  ఏర్పాటు చేయడం, వలంటీర్లను క్షేత్రస్థాయిలో అవగాహనకు పంపడం జనవరిలో ఏస్తారు. ఈ ప్రాజెక్టు ఖర్చును యూనిసెఫ్ మంజూరు చేస్తుంది. ఈ సందర్భంగా జాతీయ సేవా పథక అధికారులను వైస్ ఛాన్సలర్ తదితరులు అభినందించారు.

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21
న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# కోవిడ్ పై అవగాహనకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం



ములగాడ. న్యూస్ 99. డిసెంబర్ 13

ఒమిక్రాన్ కేసులు పెరుగుతున్న నేపధ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడానికి సేవా పథకం ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ ఒక సంవత్సరానికి గాను కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసారు. ఈ కార్యాచరణ ప్రణాళిక తయారీలో జాతీయ సేవా పథక ప్రోగ్రాం కో‌– ఆర్డినేటర్ డా సర్వసిద్ధి హరనాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి, యూనిసెఫ్ కమ్యునికేషన్ ఫర్ డవలప్ మెంట్ కన్సల్టెంట్ జేమ్స్ ప్రసాద్ పాల్గొన్నారు. వీరికి జాతీయ సేవా పథక కార్యాలయ సిబ్బంది కేశవ్. చంటి సహకారాన్ని అందించారు. ఈ ప్రాజెక్టు ను విశాఖ ఎం.వి.పి. కాలనీ నుండి గాజువాక గల ప్రాంతాలలో ను మరియు పాడేరు లోని 11 గిరిజన మండలలోని అమలు చేయనున్నారు. దీని అమలుకు సిటీలో 20 మంది ప్రోగ్రాం అధికారులను, పాడేరు డివిజన్ లో 15 మంది ప్రోగ్రాం అధికారులను, 350 మంది వలంటీర్లను (200 మందిని సిటీ నుండి 150 మందిని పాడేరు డివిజన్ నుండి) ఎంపిక చెయ్యడం జరిగింది. వీరందరికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయ్యడం, వలంటీర్లను క్షేత్ర స్థాయిలో అవగాహనకు పంపడం 2022 జనవరి చేస్తారు. ఈ ప్రాజెక్టు ఖర్చును యూనిసెఫ్ మంజూరు చేస్తుంది. ఈ సందర్భంగా జాతీయ సేవా పథక అధికారులను వైస్ ఛాన్సలర్ తదితరులు అభినందించారు,

## 14th December 2021:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS co- ordinated “The Free Cardiac Check up camp“conducted by st. Ann's J. M. Hospital, Malkapuram, visakhapatnam on 14th December 2021 at Hospital premises. Sister Bincy , Administrator of St. Ann's J. M. Hospital presided over the inaugural Meeting. NSS Volunteers assisted the camp.




FREE MEDICAL CAMP
CARDIAC CHECK UP


FREE


FREE


CAMP




FREE





RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రముఖ వైద్య నిపుణులు డా.శంభూ దత్త











**ములగాడ.న్యూస్99.డిసెంబర్14:** గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శంభూ దత్త అన్నారు. స్థానిక మల్కాపురం సెయింట్ ఆన్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో మంగళవారం హాస్పిటల్ ఆవరణంలో ఉచిత గుండెవ్యాధులు పరీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభిస్తూ- బి.పి. షుగర్ ఉన్నవారికి, స్థూలకాయం ఉన్నవారికి, ధూమపానం - గుట్కా మద్యం .. అలవాట్లు ఉన్నవారికి, శారీరక శ్రమ తగినంత లేనివారికి గుండెజబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఆయాసం వచ్చినా తీవ్ర అలసట కనిపించినా, గుండెల్లో నొప్పి, గాబారా ఉన్నా, తీవ్రమైన తలనొప్పి, కాళ్ళు వాచడం, చెమటలు పట్టడం లక్షణాలు కనబడినా వెంటనే వైద్యులను సంప్రదించాలని. షుగర్, బి.పి లను క్రమం తప్పకుండా పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించిన హాస్పటల్ పరిపాలనాధికారిణి సిస్టర్ బిన్సీ మాట్లాడుతూ... కొవ్వు తక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, తగినంత వ్యాయామం ఉండేలా చూసుకోవాలని అన్నారు.అనంతరం వైద్య శిబిరం ప్రారంభమైంది. ప్రముఖం గుండెజబ్బుల వైద్య నిపుణులు డా అనిల్ కుమార్ యహోపాత్ర, డా శంభూ దత్త, డా రజని, డా అలేఖ్య వైద్య సేవలను అందించారు.శిబిరంలో సుపీరియల్ సిస్టర్ లీలమ్మ థయిల్, నర్సింగ్ సూపరింటెండెంట్ సిస్టర్ మెర్సీ టామ్, అసిస్టెంట్ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిస్టర్ రేజి థామస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయిస్ మేరీ, ఫార్మసిస్ట్ సిస్టర్ కరోలిన్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్య లక్ష్మి నర్సింగ్ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినలు, స్థానికులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. అనంతరం పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేసారు. ఈ శిబిరం పట్ల స్థానికులు సంతృప్తిని, ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలకు బారులు తీరిన జనం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

మల్కాపురం: స్థానిక సెయింట్ ఆన్స్ ఆస్పత్రి సమీపంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సెయింట్ ఆన్స్ ఆస్పత్రి ప్రముఖ వైద్యుడు శంభు దత్త, పలువురు వైద్య సిబ్బంది శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులతో పాటు పలు సూచనలు చేశారు. డాక్టర్ శంభుదత్త మాట్లాడుతూ గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.బీపీ, సుగర్ ఉన్నవారికి, స్థూలకాయం ఉన్నవారికి,ధూమపానం,గుట్కా,మద్యం మొదలగు అలవాట్లు ఉన్నవారితో పాటు శారీరక శ్రమ లేని వారికి గుండె జబ్బులు అధికంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఆయాసం వచ్చినా,తీవ్ర అలసట కనిపించినా,గుండెల్లో నొప్పి, తీవ్రమైన తలనొప్పి,కాళ్ల వాపు, విపరీతంగా చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఏవో బిస్సీ, గుండె వైద్య నిపుణుడు అనిల్‌కుమార్,డాక్టర్లు రజిని,అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 15 December 2021
https://epaper.sakshi.com/c/64963005

ఈనాడు
epaper.eenadu.net

అవీ ఇవీ

## ఉచిత గుండె వైద్యశిబిరం

**ఆర్కేపురం(సింధియా), న్యూస్‌టుడే :** గుండెకు సంబంధించి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సెయింట్‌ఆన్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శంభు దత్త అన్నారు. మంగళవారం స్థానిక ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ఉదయం నుంచి వైద్య సేవలు అందించి... అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

Date : 15/12/2021 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

# గుండె వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




రోగులకు పరీక్షలు చేస్తున్న దృశ్యం

**మల్కాపురం:** గుండె వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శంభుదత్త సూచించారు. స్థానిక సెయింట్ ఆన్స్ జేఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆ ఆస్పత్రి ఆవరణలో మంగళవారం ఉచిత గుండె వ్యాధుల పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బీపీ, షుగర్, స్థూలకాయం ఉన్నవారికి, ధూమపానం, గుట్కా, మద్యం అలవాట్లు ఉన్నవారికి, అలాగే శారీరక శ్రమ తగినంత లేనివారికి గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఆయాసం, తీవ్ర అలసట, గుండెల్లో నొప్పి, ఆందోళనగా ఉన్నా, తీవ్రమైన తలనొప్పి, కాళ్లు వాయడం, చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రతించాలన్నారు. ఆస్పత్రి పరిపాలనాదికారి సిస్టర్ బిన్సీ మాట్లాడుతూ కొవ్వు తక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, తగినంత వ్యాయామం చేయాలన్నారు. ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు అనిల్‌కుమార్ మహాపాత్ర, శంభు దత్త, రజని, అలేఖ్య, సుబ్బారావు వైద్య సేవలు అందించారు. శిబిరంలో సిస్టర్ లీలమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ సిస్టర్ మెర్సీటామ్, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిస్టర్ రెజి థామస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయిస్ మేరీ, ఫార్మసిస్ట్ సిస్టర్ కరోలిన్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, నర్సింగ్ సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. సుమారు రెండు వందల మందికిపైగా వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు.

RNI REGN. No.APTEL/2009/29201
Postal Registration Number VSP/249/2021-23

విశాఖటుడే

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం.. అవినీతిపై సమరం..

WEBSITE : WWW.VISAKHATODAY.COM

## గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మల్కాపురం, డిసెంబర్15, విశాఖటుడే :**

గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శంభు దత్త అన్నారు. స్థానిక సెంటెన్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య పరీక్షలు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బిపి షుగర్ స్థూల కాయం ఉన్న వారికి ధూమపానం మద్యపానం అలవాటులో ఉన్నవారికి శరీరక శ్రమకు తగినంత లేని వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ అని అన్నారు ఆయాసం వచ్చిన తీవ్ర అలసట కనిపించిన గుండెల్లో నొప్పి ఉన్న తల నొప్పి మొదలగు లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని క్రమం తప్పకుండా పరీక్షలు చేయిం చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిస్టర్ బెన్నీ మాట్లాడుతూ కొవ్వు తక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని శరీరానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వందల మందికి గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు అనిల్ కుమార్ మహాపాత్ర రజిని అలేఖ్య నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ జాయిస్ మినీ ఫార్మా సిస్టర్ కరోలిన్ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి నర్సింగ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# గుండె జబ్బులపట్ల అప్రమత్తంగా ఉండాలి




ములుగాం (విజయభాను న్యూస్ ) : గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శంభూ దత్త అన్నారు. మల్కాపురం సెంట్ అన్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో సెయింట్ అన్స్ హాస్పటల్ ఆవరణ లో - గుండె వ్యాధుల పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభిస్తు - బిపి షుగర్ ఉన్నవారికి, స్థూలకాయం ఉన్నవారికి, ధూమపానం - గుట్కా, తదితర చెడు అలవాట్లు ఉన్నవారికి శారీరక శ్రమ తగినంత చేయనివారికి గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువని అన్నారు. ఆయాసం, అలసట కనిపించినా, గుండెల్లో నొప్పి, తీవ్రమైన తలనొప్పి,చెమటలు పట్టడం మొదలగు లక్షణాలు కనబడినా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ముఖ్యంగా బిపి లను క్రమం తప్పకుండా పరీక్ష చేయించుకోవాలని అన్నారు. సుమారు 200 మందికి పైగా పాల్గొన్న ఈ వైద్యశిబిరంలో అవసరమైన వారికి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు అనిల్ కుమార్ పాత్రో, డా.శంభూ దత్త, డా. రజని, డాక్టర్ సుబ్బారావు సేవలను అందించారు.

ఈ కార్యక్రమంలో ఆస్పటల్ పరిపాలన విభాగం అధికారి సిస్టర్ బిన్సి,సుపీరియర్ సిస్టర్ లీలమ్మ బాయిల్,నర్సింగ్ సూపరింటెండెంటు సిస్టర్ మెర్సి టామ్, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సిస్టర్ రెజి థామస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయిన్ మేరీ, ఫార్మసిస్ట్ సిస్టర్ కరోలిన్, జాతీయ సేవా పథకం అధికారిని ఐపీఎస్ భాగ్యలక్ష్మి,నర్సింగ్ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినిలు, స్థానికులు పాల్గొన్నారు.

## 15th December 2021:

Y. ANASUYA DEVI, NSS PO along with some NSS Volunteers visited BHARATH DYNAMICS LIMITED Exhibition & learnt about Missiles, torpedoes etc...




डायनामिक्स लिमिटेड
DYNAMICS LIMITED




THE FORCE BEH
SELFIE POINT
PRITHVI

# భారత డైనమిక్స్ లిమిటెడ్ ను

## సందర్శించిన సెయింట్ ఆన్స్ విద్యార్థినులు:

విశాఖపట్నం  భారత డైనమిక్స్ లిమిటెడ్ లో తయారవుతున్న యుద్ధ పరికరాలను. క్షిపణులను సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు. అధ్యాపకులు శుక్రవారం సందర్శించారు. "ఆజాదీ కా అమృత మహోత్సవ" లో భాగంగా బి.డి.ఎల్ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ యాత్ర వల్ల భారత సైనిక బలం తెలిసందని. మిసైల్స్ గురించి మంచి అవగాహన కలిగిందని జాతీయ సేవా పథకం సీనియర్  ప్రోగ్రాం అధికారి వై అనసూయ దేవి అన్నారు. విద్యార్థులచే ఇటువంటి పర్యటనలు చేయించడం వల్ల వారి వాస్తవిక దృష్టి పెరుగుతుందని. సృజనాత్మక శక్తి రెట్టింపవుతోందనిన్నారు. ఈ యాత్రలో అనసూయా దేవితో పాటు రోజా.శాంతి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ బృందాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అభినందించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన "స్వదేశీ - ఆత్మనిర్భన్ భారత్" పథకాలకు ఇటువంటి సంస్థలే ఉదాహరణ అని అన్నారు,









# భారత డైనమిక్స్ లిమిటెడ్ ను సందర్శించిన సెయింట్ ఆన్స్ విద్యార్థినులు



గాజువాక (విజయబాను న్యూస్) : విశాఖపట్నం లోని భారత డైనమిక్స్ లిమిటెడ్ లో తయారవుతున్న వివిధ యుద్ధ పరికరాలను, క్షిపణులను సెయింట్ ఆన్స్ కళాశాల విద్యను , అధ్యాపకులు సందర్శించారు. " ఆజాది కా అమృత మహోత్సవ్ " లో భాగంగా బి. డి.ఎల్ ఈ ప్రదర్శనముల ఏర్పాటు చేసింది. ఈ యాత్ర వల్ల భారత సైనిక బలం తెలిసిందని , మీ మిసైల్స్ గురించి మంచి అవగాహన కలిగిందని జాతీయ సేవా పథకం సీనియర్ అధికారిని వై. అనసూయాదేవి అన్నారు. విద్యార్థులతో ఇటు వంటి పర్యటనలు చేయించడం వల్ల వారి వాస్తవిక దృష్టి పెరుగుతుందని , సృజనాత్మక శక్తి రెట్టింపవుతుందని అన్నారు. ఈ యాత్రలో అనసూయ దేవి తో పాటు రోజ, శాంతి విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ బృందాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అభినందించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన స్వదేశి, 'ఆత్మ నిర్భర్ భారత్ " వంటి పథకాలకు ఇటు వంటి సంస్థ ఉదాహరణ అని అన్నారు.

## 21st December 2021:

NSS Volunteers took active role in organising Christmas celebrations at st Ann's College for women, Malkapuram, Visakhapatnam.











ST.ANN'S COLLEGE FOR WOMEN

PUBLIK IDI ANDARI PATRIKA
Reg.No APTEL /2013/53310

పబ్లిక్

ఇది అందరి పత్రిక విశాఖపట్నం

# సెయింట్ ఆన్స్ కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

విశాఖపట్నం, పబ్లిక్ విలేకరి:

జీవీఎంసీ 60వ వార్డు పరిధిలో గల సెయింట్ ఆన్స్ కళాశాలలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా ఫాథర్ ప్రదీప్ పాల్గొని మాట్లాడుతూ ప్రతీవ్యక్తి అనాదులను, పేదలను ఆదుకోవాలని, దేవుడు నిత్యం తమలో ఉండేలా మంచి పనులు చేయాలని, విలువలతో కూడిన జీవనాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు




నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ తదితరులతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు




శాంతా క్లాజ్‌తో కలిసి నృత్యాలు చేస్తున్న కళాశాల ఉపాధ్యాయులు

మల్కాపురం: సెయింటాన్స్ మహిళ కళాశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఆవరణలోని మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫాదర్ ప్రదీప్ ఏసుక్రీస్తు బోధనలు వివరించారు. కరస్పాండెంట్ గెసిల్లా, ప్రిన్సిపాల్ ప్రేమ మాట్లాడుతూ క్రీస్తు ప్రేమ, శాంతి మార్గాలను చూపారని.. ఆ మార్గంలో యువత నడవాలన్నారు. అనంతరం విద్యార్థినులు ఆటపాటలు, నాటికల ప్రదర్శనలతో అలరించారు. శాంతాక్లాజ్ హంగామాతో వేడుకలు వైభవంగా సాగాయి.




అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన

సాక్షి Wed, 22 December 2021
https://epaper.sakshi.com/c/65109397